ప్రజాశక్తి
బుధవారం 11 అక్టోబర్ 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

విద్యుత్ భారాలపై
15 వరకు ఇంటింటా ప్రచారం

- 15న ప్రజా బ్యాలెట్
- వామపక్ష నేతల పిలుపు

మాట్లాడుతున్న గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రప్రభుత్వం ప్రజలపై మోపుతున్న విద్యుత్తు భారాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి.. ప్రజా పోరాటాలు నిర్వహించడానికి ఈ నెల 9 నుంచి 15 వరకు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఐ ఎమ్ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనకు కొనసాగింపుగా ఈ నెల 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయాలని రాష్ట్ర వామపక్ష పార్టీలు నిర్ణయించాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున కరపత్రాల ద్వారా పాలకులు చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజలు పడుతున్న విద్యుత్ ఇబ్బందులపై త్వరలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించి.. రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామన్నారు. విద్యుత్ ఛార్జీలు ప్రతి నెలా క్రమక్రమంగా పెరగడంతో ప్రజలు ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్ల వరకు అందరికీ ఉచిత విద్యుత్తు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేశారన్నారు. ఛార్జీల పెంపు, ట్రూఅప్ సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం ఫిక్స్ చార్జీలు, కస్టమర్ ఛార్జీలు, సర్ ఛార్జీలు.. ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడుతున్నారన్నారు. రైతుల ఉచిత విద్యుత్తుకు ఎసరు పెడుతున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారని తెలిపారు. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ▶ 2లో

భూ బకాసురులు..!

కబ్జాకు గురైన భూమి

- ఒంగోలులో రెచ్చిపోతున్న కబ్జాదారులు
- ఒకే సర్వే నెంబర్‌లో 90 ప్లాట్లు ఆక్రమణ
- నకిలీ పత్రాలు సృష్టించిన వైనం
- ప్రశ్నిస్తే చంపుతామంటూ బెదిరింపులు
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

- అతని పేరు ఉప్పాల రమేష్ కుమార్. స్వస్థలం కనిగిరి. ప్రస్తుతం విజయవాడ భవానీ పురంలో ఉంటున్నారు. ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామ శివారు సర్వే నెంబర్ 186/1లో 15, 16, 19, 20 ప్లాట్లను 1986 సంవత్సరంలో కొనుగోలు చేశారు. ఈ స్థలాలను కొందరు భూబకాసురులు ఆక్రమించారు.

- ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన ఎస్‌డి అల్లాభక్షుది ఇలాంటి కథే.. ఉద్యోగ విరమణ చేసిన తరువాత ఇల్లు కట్టుకోవాలని స్థలం కొనుక్కుంటే కబ్జాదారులు ఆక్రమించారు. స్థలంలోకి వెళితే కబ్జాదారులు గడ్డపారతో చంపుతామని బెదిరిస్తున్నారు. చేసేదీ ఏమీ లేక పోలీసులను ఆశ్రయించారు.

- త్రోవగుంటకు చెందిన గరికముక్కల పూర్ణచంద్రకుమార్ కూడా భూకబ్జా బాధితుడే. ముక్తినూతలపాడులో 50 సెంట్ల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. తన తండ్రి పేర పట్టాదారు పాస్‌పుస్తకం, అన్ని దస్త్రాలు ఉన్నాయి. కబ్జాదారులు నకిలీ పట్టాలు సృష్టించి పూర్ణచంద్రకుమార్‌ను పొలం తమదని బెదిరిస్తున్నారు.

ఒంగోలు నగరంలో భూబకాసురులకు ఆగడాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.. నగరంలో కబ్జాదారులు రెచ్చిపోతు న్నారు. కొందరు ముఠాగా ఏర్పడి ఖాళీగా ఉన్న స్థలాలను ఎంపిక చేసుకొని కబ్జాలకు పాల్పడుతున్నారు. వాస్తవ లబ్ధిదారులు వస్తే ఈ స్థలాలు తమవంటూ ఇందుకు తమ వద్ద పట్టాలు, ఇతర డాక్యుమెంట్లు ఉన్నాయం టూ స్థలంలోకి వస్తే చంపుతామని బెదిరిస్తున్నారు. దీంతో వాస్తవ లబ్ధిదారులు ఏమి చేయాలో పాలుపోక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు.

ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులు

ఒకే సర్వే నెంబర్‌లో 90 ప్లాట్లు ఆక్రమణ

కబ్జాదారులు పట్టా భూములను దర్జాగా ఆక్రమించుకున్నారు. ▶ 2లో

వికేంద్రీకరణ ఎక్కడ.?

- స్థానికసంస్థల్లో రాజకీయ నిర్ణయాలే కీలకం
- మున్సిపాలిటీల్లో ఎమ్మెల్యేలు చెప్పినవే తీర్మానాలు..
- పన్నులు ప్రభుత్వ ఖాతాలకు జమ..
- చెల్లింపులూ అక్కడ నుంచే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అధికార వికేంద్రీకరణ అనే పదాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా వాడుతోంది. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నుంచే ఈ వికేంద్రీకరణ వ్యవహారం తెరపైకి వచ్చింది. అయితే వికేంద్రీకరణ ఎక్కడుంది? నిజంగా అమలు జరుగుతుందా? దాని వల్ల ప్రజలకు ఒనగూడినదేమిటి? అనేది ఇప్పుడు చర్చించాల్సిన అంశం. వాస్తవానికి ప్రచారానికే వికేంద్రీకరణ పరిమితమైంది. అందుకు నిధులు, విధుల కోసం స్థానికసంస్థల్లో గెలిచిన సర్పంచులు మొదలు మున్సిపాల్టీల్లో ఛైర్మన్ల వరకూ అందరూ ఇప్పుడు ఉత్సవ విగ్రహాలుగానే మిగిలారు.

స్థానిక సంస్థలను మూడంచెల ప్రభుత్వంగా గుర్తించాక అన్నీ ఇక్కడే నిర్వహించుకునేలా రాజ్యాంగంలో 73, 74 ఆర్టికల్స్ సవరణ జరిగింది. దీని ప్రకారం ఐదేళ్లకొకసారి ఎన్నికలు జరగాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, బలహీనవర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అధికారాల బదలాయింపు జరగాలి. నిధులు వాటా ప్రకారం రావాలి. పన్నుల వసూళ్లు మొదలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టే ప్రతి నిర్ణయం స్థానికసంస్థల్లోనే జరగాల్సి ఉంది. అయితే పైన ప్రస్తావించిన ఐదారు అంశాలు కూడా అమలు కావడం లేదు. రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికైన స్థానికసంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర ఉండటం లేదు. అక్కడ పెత్తనం చేసే వర్గాలదే పెత్తనంగా మారింది. రిజర్వేషన్ వల్ల గెలిచిన ప్రజాప్రతినిధులు నామమాత్రంగా ఉంటున్నారు. కేవలం సంతకాలకే పరిమితమవుతున్నారు. రాజకీయ పెత్తనం కీలకం. అక్కడ పాలకపక్షంలో ఉన్న పెత్తనం చేసే నేతలే స్థానికసంస్థలను నడుపుతున్నారు. ప్రణాళికలు, నిర్ణయాలు, చేపట్టాల్సిన పనుల్లో ఎక్కడా వీరి పాత్ర ఉండటం లేదు. వార్డు సభ్యులు, గ్రామసభలు తంతుగానే ఉన్నాయి. అధికారులు, ఎమ్మెల్యేల పాత్రే కీలకం. పనులు మంజూరు చేసే అధికారం కూడా పంచాయతీలకు కనిపించడం లేదు. పనులు మంజూరు చేస్తే తీర్మానాలు తీసుకొని కాంట్రాక్టర్లు, పాలకపక్ష నేతలు పనులు చేసుకుంటున్నారు. ప్రతిపక్షం గెలిచిన చోట్ల తీర్మానాల కోసం ప్రలోభాలు, రాజకీయ పేచీలు తెరపైకి వస్తున్నాయి. ఇక పంచాయతీల్లో వసూలు చేసిన ఇంటిపన్నులు, కుళాయి పన్నులు మొత్తం రాష్ట్ర ఖజానాకు చేరాయి. 14, 15 ఆర్థిక సంఘాల నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకుంది. వీటి కోసం సర్పంచులు ఇటీవల పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. కరెంటు బిల్లుల కోసం కొంత మినహాయించుకొని కొంత పంచాయతీలకు విడుదల చేశారు. చేపట్టిన పనుల బిల్లులను సిఎఫ్ఎంఎస్ పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయాల్సి ఉంది. ఇది వికేంద్రీకరణ అవుతుందా? చెప్పాల్సి ఉంది. ఇక మున్సిపాలిటీల్లో ఎమ్మెల్యేలదే పెత్తనం. ఎమ్మెల్యేలు ఏదిచెబితే దాన్ని అమలుచేస్తున్నారు. ఒంగోలు కార్పొరేషన్ మొదలు అన్ని నగర పంచాయతీల్లో ఇదే జరుగుతోంది. ఒంగోలుకు సమీపంలోని ఓ ఫ్యాక్టరీని తరలించాలని చేసిన తీర్మానం అంతా రాజకీయంగానే జరిగిందనే విమర్శలు న్నాయి. ఇలాంటి నిర్ణయాలు అనేకం జరుగు తున్నాయి. వార్డుసభ్యుల అభిప్రాయాలకు సంబంధం లేదు. ఎమ్మెల్యే ఏది చెబితే దాన్ని అమలు చేస్తున్నారు. ఇక అధికారులు కూడా కౌన్సిళ్లు, పంచాయతీలు చేసిన తీర్మానాలకు సంబంధం లేకుండా అనేక పనులు చేస్తున్నారు. ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇవన్నీ ▶ 2లో

ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నాచేస్తున్న విఐపిలు

వివోఏల సమస్యలు పరిష్కరించాలి..

వెలుగు యానిమేటర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

మాట్లాడుతున్న మంత్రి సురేష్

బాధితులకు

సంపూర్ణ న్యాయం జరిగేలా చర్యలు

మంత్రి ఆదిమూలపు సురేష్

శాశ్వత గూడు కల్పించేందుకు కృషి: కలెక్టర్

ప్రజాశక్తి-వేటపాలెం

నిరుపేదలకు శాశ్వత గూడు కల్పించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని కలెక్టర్ పి రంజిత్‌బాషా అన్నారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం, కొణిజేటి నగర్-2 నిర్మించిన జగనన్న కాలనీని ఆయన మంగళవారం పరిశీలించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 12న జగనన్న కాలనీలను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నారని చెప్పారు. అదే స్ఫూర్తితో ప్రతి జిల్లాలో ఒక కాలనీని ప్రారంభానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. మన జిల్లాలో కొణిజేటి నగర్-2 కాలనీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. 303 మందికి నివేశన స్థలాలు పంపిణీ చేసి డిఆర్‌డిఎ ద్వారా నాలుగు కోట్ల 40 లక్షల రూపాయలు అందించినట్లు వివరించారు. ఈ గృహాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి కాకినాడ సామర్లకోట వద్ద లాంఛనంగా ప్రారంభిస్తారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పదకొండు వేల ఇళ్లను పూర్తి చేసినట్లు తెలిపారు. మరో 12 వేల గృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వాటిని సంపూర్ణంగా పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి జెవిఎస్ ఆర్‌కెవి ప్రసాద్, డిఆర్‌డిఏ పిడి అర్జునరావు, డ్వామా పిడి వై శంకర్‌నాయక్, ఎస్‌ఈపిఆర్‌జె హరే రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ చింతా విద్యాసాగర్, డిఎల్‌డిఒ రాజేష్, సోషల్ వెల్ఫేర్ డిడి, వేటపాలెం మండలం ప్రత్యేక అధికారి జె రాజాదిబోరా, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ ఎస్ సతీష్ చంద్ర, హౌసింగ్ డిఈ గోవిందరెడ్డి, పంచాయతీరాజ్ డిఈ ఎస్ శేషయ్య, మండల తహశీల్దారు అశోకవర్ధని, ఏపిఎం శ్రీనివాసరావు, ఏఈ రామ్ కుమార్, హౌసింగ్ ఏఈలు అన్వర్ బాషా, సుబ్బారావు, శ్రీనివాసరావు, రాజశేఖర్, దుర్గా రమేష్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, శివలీల, శారద పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

భూబకాసురులు..!

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు మండలం ముక్కినూతలపాడు గ్రామ శివారు ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వెనుక సర్వే నెంబర్ 186/1లో వేసిన వెంచర్‌లోని 90 ప్లాట్లను ఆక్రమించటం గమనార్హం. 1986లో పరమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ పేరిట ఐవి రత్నం వెంచర్ వేశారు. మధ్యతరగతికి చెందిన కొందరు అప్పట్లో ప్లాట్లను కొనుగోలు చేశారు. తరువాత వారు తమ స్థలమే కదా.! ఎక్కడికి పోతుందనే ధీమాలో ఉండటం కబ్జాదారులకు కలిసి వచ్చింది. 2006లో ఈ భూములకు దొంగ పట్టాలు సృష్టించారు. 2010లో పొజిషన్ పట్టాలు పొందినట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. 2012 జనవరి 19 నుంచి మండల రెవెన్యూ అధికారి పోస్టు తహశీల్దార్‌గా మారితే 2010 నాటికే తహశీల్దార్ పట్టాలు ఇచ్చినట్లు పత్రాలు సృష్టించటం గమనార్హం. రెవెన్యూ రికార్డులలో నకిలీ పట్టాలకు నెంబర్లు ఎక్కడా లేవని, ఇందుకు సంబంధించి ఒంగోలు తహశీల్దార్ బాధితులకు ఎండార్స్‌మెంట్ ఇచ్చారు.

పోలీసులను ఆశ్రయించిన బాధితులు

తమకు సంబంధించిన స్థలాలు కొందరు ఆక్రమించారని, అడిగితే చంపుతామని బెదిరిస్తున్నట్లు లబ్ధిదారులు ఒంగోలు తాలూకా పోలీసులను ఆశ్రయించారు. లబ్ధిదారులు చెబుతున్న వాస్తవాలు విన్న పోలీసులకే దిమ్మతిరిగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో నిమగ్నమయ్యారు.

50 సెంట్ల పొలాన్ని ఆక్రమించారు..

- గరికిముక్కల పూర్ణచంద్రకుమార్, బాధితుడు త్రోవగుంట

తన తండ్రి నుంచి సంక్రమించిన 50 సెంట్ల భూమిని కబ్జాదారులు ఆక్రమించి స్థలంలో గుడిసెలు వేశారు. ఈ భూమికి తన తండ్రి వెంకటేశ్వర్లు పేర పట్టాదారు పాస్ పుస్తకం ఉండగా, గతంలో శనగ పంట వేశా. ఒంగోలు మండల తహశీల్దార్‌ను కలిస్తే కోర్టుకు వెళ్ళాలని సలహా ఇచ్చారు.

చంపుతామని బెదిరిస్తున్నారు

- ఎస్‌డి అల్లాభక్షు, బాధితుడు ఒంగోలు

ఉద్యోగ విరమణ తరవాత ఇల్లు కట్టుకుందామని స్థలం కొన్నా.. సర్వే నెంబర్ 186/1లో 46వ ప్లాట్ కొనుగోలు చేశా.. ఈ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించారు. ఒకసారి స్థలంలోకి వెళితే గడ్డపారతో చంపుతామని బెదిరిస్తున్నారు. కలెక్టర్, ఎస్‌పిలు స్పందించి దోపిడీదారులపై పీడీ యాక్ట్ వేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా..

1986లో ప్లాట్లు కొన్నాం..

ఉప్పాల రమేష్ కుమార్, విజయవాడ

తమ తల్లి పేర 1986లో సర్వే నెంబర్ 186/1లో 15, 16, 19, 20 ప్లాట్లు కొనుగోలు చేశాం. తాము కొనుగోలు చేసిన స్థలంలో కబ్జాదారులు గుడిసెలు వేశారు. ఈ స్థలం తాము కొన్నామంటే స్థలం డాక్యుమెంట్లు ఉన్నాయని బెదిరిస్తున్నారు. అధికారులు మాకు న్యాయం చేయాలి.

15 వరకు ఇంటింటా ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తివేయాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని, అదానీ వంటి కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. ఈ నెల 15న విద్యుత్‌భారాలపై ప్రజా బ్యాలెట్ కోరేందుకు ప్రజల్లోకి వెళతామన్నారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు మామిడి బత్తుల అశోక్, సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

వికేంద్రీకరణ ఎక్కడ..?

(మొదటిపేజీ తరువాయి)

వికేంద్రీకరణకు విరుద్ధంగానే సాగుతున్నాయి. విధుల బదలాయింపు పూర్తిగా జరగలేదు. మున్సిపల్ కార్పొరేషన్లకు 18 రకాలు విధులు అప్పగించాల్సి ఉండగా కేవలం 13 మాత్రమే ఇచ్చారు. మున్సిపాలిటీలకు ఏడు అధికారాలు, పంచాయతీలకు 29 రకాల విధులు అప్పగించాల్సి ఉండగా కేవలం 10 మాత్రమే ఇచ్చారు. మిగతావన్నీ రాష్ట్రప్రభుత్వం నేరుగా చూస్తోంది. దీన్ని వికేంద్రీకరణ అందామా? అనేదీ ఆలోచించాలి. ఇక కొత్తగా వచ్చిన సచివాలయ వ్యవస్థపై ఇప్పటికే కాగ్ అక్షింతలు వేసింది. సర్పంచులతో సమన్వయం లేదు. గ్రామ పంచాయతీలకు, సచివాలయ ఉద్యోగుల మధ్య సమన్వయం లేదు. సమాంతర వ్యవస్థగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను వదిలేసి సచివాలయ వ్యవస్థతోనే పాలన సాగిస్తోంది. దీంతో సర్పంచులు తామెందుకు..? అనే ప్రశ్న వేసుకునేలా చేశారు. ప్రజలు ఎన్నుకున్న సర్పంచులకు ప్రాధాన్యత లేనప్పుడు వికేంద్రీకరణ అనేది ఉందా? లేదా? అనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించుకోవాలి.

పాఠశాలలకు వంట పాత్రలు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుండి విడుదలైన రూ.4,41,246 విలువైన 11 రకాల వంట పాత్రలను మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంపీపీ డీవీ లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయభాస్కరి చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా జగనన్న గోరుముద్ద నిర్వహణకు గాను ప్రభుత్వం ఈ పాత్రలు అందజేసినట్లు వారు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు ఇలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులకు అవసరమైన రీతిలో ప్రభుత్వ మెనూ ప్రకారం భోజన వసతిని ఏర్పాటు చేసేందుకు గాను ఈ పాత్రలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్, ఎన్ దేవరాజ్, భట్టిప్రోలు టిఆర్ఎస్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సి కోటేశ్వరరావు, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ తదితరులు ఉన్నారు.

చర్చి ప్రతిష్ట దిగజార్చుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో క్రైస్తవుల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రచార మాధ్యమాల ద్వారా పోస్టులు ప్రచారం చేస్తున్న వారిపై బాపట్ల సిబిజెడ్ చర్చి కార్యదర్శి జొన్నలగడ్డ సాదు హర్షర్, కార్యవర్గ సభ్యులు మంగళవారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఏబీఎం చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాదు హర్షర్ మాట్లాడుతూ బాపట్ల ఎబిఎం హైస్కూల్ నిర్వాహకులమని చెప్పుకుంటున్న దుడ్డు జాన్ బాబురావు, ఎబిఎం కాంపౌండ్ కస్టోడియన్ అని తప్పుడు పత్రాలు సృష్టించుకుని ప్రచారం చేసుకుంటున్న దుడ్డు జాన్ వరప్రసాద్, శీలం రోజన్ బాబు, మాదవరపు రమేష్, పట్టణంలో ఎట్టివారిపాలెనికి చెందిన డి అంకమ్మరావు (రవి), లు ఏబీఎం చర్చి ప్రతిష్టకు భంగం కలిగే విధంగా దుష్ప్రచారం చేస్తున్నార న్నారు. సమావేశంలో వేమవరపు విజయ్, జొన్నలగడ్డ క్రిస్టఫర్, ప్రేమ్ చంద్, గద్దం మరియదాసు, మాసిపోగు వేణు, బెజవాడ శేఖర్, అంబటి మరి దాసు, గుత్తి సురేష్ పాల్గొన్నారు.

ప్రకటన

ఒరిజినల్ దస్తావేజు పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు టౌన్-524002, శంకర్ పబ్లిక్ పాఠశాల ఎదురు, ఉస్మాన్ సాహెబ్ పేట, శ్రీ సాయి నిలయం, ఇంటి నెం.4-1-715, **ఇమ్మిడిశెట్టి వెంకటరత్నం గారి భార్య శ్రీమతి ఇమ్మిడిశెట్టి సుబ్బరత్నం (ఆధార్ నెం.6083 4743 6684) అను నేను తేది.07-10-2023న**, ఒంగోలులోని లంబాడి డొంక వద్ద ఉన్న రత్నం టవర్స్ వద్ద నా వద్ద ఉన్నటువంటి **ముక్కినూతలపాడు గ్రామ పంచాయితి సర్వే నెం.205/1ఏ** కు సంబంధించిన ఒరిజినల్ **దస్తావేజు నెం.336/1984** ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో రిజిష్టరు అయినటువంటి ఒరిజినల్ దస్తావేజు పోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజు **నెం.366/1984** దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు గాని, ఫోన్ నెంబరుకు గాని తెలియపరచవలసినదిగా కోరుతున్నాను.

స్థలం : ఒంగోలు ఇటు:ఇమ్మిడిశెట్టి సుబ్బరత్నం
తేది : 08-10-2023 సెల్ : 9848516256

CHANGE OF NAME

I, **METHALLA RAMULAMMA**, D/o. Yesupadam (Old Name), resident of D.No. 7-89, SC Colony, Surareddypalem, Tangutur Mandal, Prakasam District- 523 272, A.P., I have changed my name to **METHALLA MANASA** D/o. Yesupadam (New Name), Hence forth I will be known as **METHALLA MANASA** applicable for all purposes

డాక్యుమెంట్లు పోయినవి

ప్రకాశం జిల్లా, పీసీపల్లి మండలం, పాత ముద్దపాడు గ్రామ రెవెన్యూ కు చెందిన ముద్దా దివనమ్మ భర్త రోశయ్య మాలే లక్ష్మిరెడ్డి దగ్గర కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 78 లో 1.50 సెంట్లు 80/5 లో 0.24 సెంట్లు 80/12 లో 0.42 సెంట్లు 81/1 లో 63.1/3 సెంట్లు 81/2 లో 0.73 1/3 సెంట్లు 80/6 లో 0.05 1/6 సెంట్లు మొత్తం విస్తీర్ణం 3.57,5/6 సెంట్లు గల డాక్యుమెంట్స్ 04.09.2023 న పాత ముద్దపాడు నుండి పీసీ పల్లి కి ఆటోలో వస్తుండగా జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ కింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ముద్దా దివనమ్మ, భర్త రోశయ్య
పాత ముద్దపాడు
పి.సి.పల్లి మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 9177977816

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి గారి కోర్టులో

I.A. No. 813/2019 in A.S. No. /2019

బిట్వీన్:
నరాలశెట్టి భద్రయ్య మరియు ఇతరులు..పిటీషనర్స్
ఎదిరి
పోతంశెట్టి వెంకాయమ్మ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్

టు
R5) పోతంశెట్టి భావన్నారాయణ, S/o లేట్ లక్ష్మయ్య, R/o నరాలశెట్టి వారిపాలెం, బాపట్ల, బాపట్లజిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో కోర్టువారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక మీరు ది. 2-11-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరయి స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ మీకు గల అభ్యంతరములు తెలియజేయగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై పిటీషను మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

గుంటూరు.
ది.9-10-2023

చావా నాగేశ్వరరావు,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్స్

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్ : 439/2020

షేక్ మహ్మద్ షఫి ..... వాది
వర్సెస్
వేమిరెడ్డి కృష్ణారెడ్డి మరియు పదమూడు మంది ....ప్రతివాది

ప్రతివాది చిరునామా:-

7వ ప్రతివాది/వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తండ్రి ఈశ్వర్‌రెడ్డి, వయస్సు సుమారు 48 సంవత్సరములు, హిందూ, వ్యవసాయం, అనుమలవీడు పోస్టు& గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
9వ ప్రతివాది/వేమిరెడ్డి క్రిష్ణరెడ్డి తండ్రి ఈశ్వర్‌రెడ్డి, వయస్సు సుమారు 40 సంవత్సరములు, హిందూ, వ్యవసాయం, అనుమలవీడు పోస్టు& గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
11వ ప్రతివాది/వేమిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి శివరామిరెడ్డి, వయస్సు సుమారు 35 సంవత్సరములు, హిందూ, వ్యవసాయం, అనుమలవీడు పోస్టు& గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైయింటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 1వ తేదీ నవంబర్ నెల 2023సం॥లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు శ్రీ షేక్.యాసిన్‌బాషా
తేది:10.10.2023 వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్ 518/2022

దేమ రామప్రసాద్ ... వాది
వర్సెస్
షేక్.నాయబ్‌రసూల్ ......ప్రతివాది

ప్రతివాది చిరునామా:-

ప్రతివాది/షేక్.నాయబ్‌రసూల్ తండ్రి షేక్.హుస్సేన్‌వలి, వయస్సు సుమారు 30 సంవత్సరములు, ముస్లిం, ఆర్మీ (నెం.15507819పి, రిజిమెంట్ నెం.57ARMUD), నివాసం ఇంటి నెం.4-153, 4వ వార్డు, వీరమసాయిదీవీధి, ముండ్లపాడు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా. ప్రస్తుతం కమాండింగ్ ఆఫీసర్ ఆటో రేగిమెంట్ ACC&S, C/O 56ఏపిఒ, పిన్ 900476

పై నెంబరు దావాలో వాది దావా ప్లైయింటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 12వ తేదీ అక్టోబర్ నెల 2023సం॥లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు శ్రీ షేక్.యాసిన్‌బాషా
తేది:10.10.2023 వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్:176/2019

షేక్ రఫూఖ్ బాషా .... వాది
వర్సెస్
గురుప్రసాద్‌రెడ్డి ....ప్రతివాది

ప్రతివాది చిరునామా:-

ప్రతివాది/గురుప్రసాద్‌రెడ్డి తండ్రి ద్వారకాచర్ల గురివిరెడ్డి,వయస్సు సుమారు 35 సంవత్సరములు, ప్రైవేటు ఎంప్లాయ్, హిందూ, గిద్దలూరు పోస్టు& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైయింటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 12వ తేదీ అక్టోబర్ నెల 2023సం॥లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు శ్రీ షేక్.యాసిన్‌బాషా
తేది:10.10.2023 వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగేలా చర్యలు

- మంత్రి ఆదిమూలపు సురేష్
- దర్యాప్తు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి
- రిలీఫ్ చెల్లింపులపై ప్రత్యేక యాప్ ఏర్పాటు
- అధికారులకు మున్సిపల్ శాఖ మంత్రి ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టంలో నమోదైన కేసులలో బాధితులకు త్వరగా సంపూర్ణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన ప్రకాశం భవనంలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. సమావేశంలో మంత్రి సురేష్‌తో పాటు ఎస్‌పి మలికా గర్గ్, జెసి కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తొలుత గత సమావేశంలో తీర్మానించిన అంశాలు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్ సభ్యులందరికీ వివరించారు. ఈ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సురేష్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం సమావేశంలో చర్చించిన అంశాలను, తీసుకున్న నిర్ణయాలను మంత్రి సురేష్ మీడియాకు వివరించారు. ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగిన దాడులలో ఈ చట్టంలో దోషులపై సాంకేతికంగా, సాక్ష్యాల పరంగా ఎలాంటి లోపాలు లేకుండా కేసులు నమోదు చేసి శిక్ష పడేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కేసులలో దర్యాప్తును వేగవంతం చేయడంతో మూడోవంతు కేసులలో దోషులకు శిక్ష పడినట్లు తెలిపారు. బాధితులకు చట్ట ప్రకారం దక్కాల్సిన ఆర్థిక ప్రయోజనం కూడా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ చట్టంలో నమోదైన కేసులు, వాటి దర్యాప్తు స్థితి, దోషులకు శిక్ష, బాధితులకు పరిహారం చెల్లింపు వంటి వివరాలన్నీ ప్రజలకు తెలిసేలా ప్రత్యేక మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి తేవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రకాశం జిల్లాలో ఇలాంటి సేవలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కేసుల దర్యాప్తును వివిధ స్థాయిలలో పూర్తి చేయడానికి ఎస్.ఎల్.ఏ. గడువును కూడా నిర్దేశించాలని ఈ సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు మంత్రి వెల్లడించారు. కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు నాగార్జున సాగర్ నుంచి తాగు అవసరాల కోసం విడుదల చేస్తున్న వీటిని కేవలం అందునిమిత్తమే వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించానున్నారు. ఈ నెలాఖరుకు వెలిగొండ ప్రాజెక్ట్ రెండవ సొరంగం పనులు పూర్తి చేసేలా చూస్తామన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి. ఎస్.టి.ల భూములకు సంబంధించిన కేసులు గత ఆరు నెలలుగా గణనీయంగా తగ్గాయన్నారు. ఈ కేసుల పరిష్కారానికి ఆర్డీవోలు, డిఎస్‌పిలు ప్రతి నెలా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. 20 ఏళ్ల క్రితం మంజూరు చేసిన అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు జారీ చేయడానికి పరిశీలన ప్రక్రియ 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. ఎస్.సి., ఎస్.టి.ల శ్మశాన భూములు అక్రమణలకు గురికాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ ఏడాది మే, జూన్, జులై నెలలలో 37 అట్రాసిటీ కేసులు నమోదయ్యాయన్నారు. బాధితులకు రూ.1,08,50,000 లు పరిహారం ఇచ్చామన్నారు.

ఎస్.పి. మట్లాడుతూ అట్రాసిటీ కేసుల దర్యాప్తు విషయంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. చార్జిషీటు దాఖలులో ఎలాంటి లోపాలు లేకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సహకారం తీసుకుంటున్నామన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూస్తున్నామని ఎస్.పి. తెలిపారు. ఈ విషయంలో విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు కూడా పోలీసు అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. సభ్యులు పొట్లూరి లక్ష్మయ్య, బొమ్మతోటి రమణమ్మ, పెరిక జయరావు, పందేటి నాగరాజు, గూడూరి. వినోద్ కుమార్ ప్రసంగించారు. సమావేశంలో డిఆర్‌ఒ ఆర్. శ్రీలత, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు విశ్వేశ్వరరావు, అజయ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజనీ కుమారి, డిఎస్‌పిలు, తహశీల్దార్ లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బెట్టింగ్ జోలికి వెళితే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి-మార్కాపురం

క్రికెట్ బెట్టింగుల జోలికి వెళితే ఎంతటి వారైనా కఠిన చర్యలకు గురికాక తప్పదని మార్కాపురం సిఐ ఎం.భీమానాయక్ హెచ్చరించారు. మంగళవారం తనను కలిసిన విలేకరులతో సిఐ భీమానాయక్ మాట్లాడారు. యువకుల బలహీనతలను సొమ్ము చేసుకోవాలని, తద్వారా అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలనే ఆశలు పెట్టుకుంటే జైలుకు వెళ్లక తప్పదన్నారు. ఐ.సి.సి క్రికెట్ ప్రపంచ కప్-2023 జరుగుతున్న నేపథ్యంలో మార్కాపురం పట్టణంతో పాటు మండలంలో పోలీస్ నిఘా పెంచినట్లు చెప్పారు. ఈ పాటికే తనిఖీలు మొదలు పెట్టినట్లు చెప్పారు. అమాయక యువత బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి... క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏ.పి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.

సిఐ భీమా నాయక్

బస్టాండ్ పరిసరాలను పరిశీలిస్తున్న పోలీసులు

సాగర్ కవచ్

ప్రజాశక్తి-శింగరాయకొండ

సముద్ర తీర ప్రాంతంలో మంగళవారం నాడు సాగర్ కవచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెరైన్ సీఐ కేఎస్ కిషోర్‌కుమార్, శింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి.శ్రీరామ్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్, బస్టాండు, పాకల ఊళ్లపాలెం, బింగినపల్లి సముద్ర తీర ప్రాంతం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సముద్ర తీర ప్రాంతంతో పాటు రవాణా సౌకర్యం ఉన్న ప్రాంతంలోకి తీవ్రవాదులు వస్తే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ఈ సాగర్ కవచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. రైల్వేస్టేషన్‌లో కూడా బందోబస్తు ఏర్పాటు చేసి కొత్త వ్యక్తులను గమనిస్తూ ఉన్నారు.

కంది పంటను పరిశీలిస్తున్న దృశ్యం

కంది పంటను పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని ఇలవర, చినకండ్లగుంట గ్రామాలలో కంది పంటను మండల ప్రత్యేక అధికారి, ఆత్మ పిడి అన్నపూర్ణ పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ కందిపంటకు వెర్రి తెగులు, కుచ్చు వైరస్ తెగులు ఉన్నదని ఇది నల్లి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. దీని నివారణకు 30 నుంచి 40 రోజుల వయస్సులో ఉన్న పైరుకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. కంది కళ్లెకు రాకముందే వేపనూనె గాడతను అనుసరించాలని అన్నారు. పూతకు వచ్చి గూడు ఏర్పడిన తర్వాత పురుగు మందులు పిచికారి మొదలు పెట్టిన యెడల పురుగు చేసిన నష్టంతో పాటు, పూత కూడా రాలిపోయే ప్రమాదం ఉంది కనుక కళ్లెకు రాకముందే నివారణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అదికారి శేషమ్మ, విఏఏలు శ్రీనివాస్, మహేష్, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జీతాలు ఇంకా రాలేదు

గిద్దలూరు రూరల్ : ఈ నెల పది రోజులు గడిచినా జీతాల కోసం ఎదురు చూస్తున్నామని, జీతాలు, పింఛన్లు రాకపోవడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పింఛనర్లు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికీ జీతాలు రాక పింఛనర్లు నిత్యావసర ఖర్చులు, అనారోగ్య రీత్యా మందులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగస్తులు, పింఛనర్లు ఆందోళనకు గురి కాకుండా ప్రతి నెల1వ తేదీనే జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

ఆదమరిపించి... ఆపై దోచుకొని...

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఏటీఎం సెంటర్లో ఆదమరిపించి ఏకంగా ఏటీఎం కార్డును తీసుకువెళ్లి డబ్బులను దోచుకున్న సంఘటన శింగరాయకొండలో చోటు చేసుకుంది. సోమరాజుపల్లి గ్రామానికి చెందిన కరేటీ మల్లికార్జున అనే వ్యక్తి ఏటీఎం పిన్ జనరేషన్ చేయించుకునేందుకు వెళ్ళాడు. అక్కడ ఓ వ్యక్తి సహాయం తీసుకుని ఏటీఎంలో పిన్ జనరేషన్ చేయించుకుండగా మరొక వ్యక్తి వచ్చి ఆలస్యం అవుతుందని హడావుడి చేసి ఏటీఎం కార్డును తీసుకొని మల్లికార్జున చెప్పిన వివరాలు మొత్తం తీసుకొని పిన్ జనరేషన్ చేశాడు. ఆ తర్వాత మల్లికార్జున ఏటీఎంను తీసుకొని అతని వద్ద ఉన్న ఏటీఎం ను మల్లికార్జునకిచ్చాడు. గంట తర్వాత చూస్తే మల్లికార్జున డబ్బులు అకౌంట్‌లో నుంచి డ్రా అయినట్టు మెసేజ్ రావడం జరిగింది. ఏటీఎం కార్డు జేబులో ఉండగా ఎలా డ్రా అవుతుంది అని చెక్ చేసుకునే సమయంలో ఏటీఎం కార్డు మార్పులు జరిగినట్లు నిర్ధారించుకున్నాడు. వెంటనే బ్యాంకుకు వెళ్లి ఎక్కడ ఏం జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నాడు. శింగరాయకొండ ఎస్‌బిఐతో పాటు ఉలవపాడు పెట్రోల్ బంకు వద్ద ఏటీఎం కార్డు నుంచి బంకు వారికి కమిషన్ ఇచ్చి డబ్బులు డ్రా చేసుకోవడం జరిగింది. ఇదంతా వివరాలు తెలుసుకొని శింగరాయకొండ ఎస్సై టి.శ్రీరామ్‌కు విషయం తెలియడంతో హుటా హుటిన ఉలవపాడు పెట్రోల్ బంకు వద్దకు వెళ్లి విచారించారు. అక్కడ సీసీ కెమెరాలు పరిశీలించగా ఏటీఎం కార్డును దొంగలించి డబ్బులు డ్రా చేసిన వ్యక్తిని గుర్తించారు. అప్పటికే రూ.43వేలు డ్రా చేసిన విషయాన్ని తెలుసుకొని మోసపోయానని తెలుసుకున్న మల్లికార్జున లబో దిబోమన్నాడు. తనకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.

పెట్రోలు బంక్‌లో డబ్బులు తీసుకుటున్న దొంగ

మాజీ సిఎం ములాయంసింగ్ యాదవ్‌కు ఘన నివాళి

ములాయంసింగ్ యాదవ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు పిలుపు మేరకు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ములాయం సింగ్ యాదవ్ మొదటి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు బంగ్లా సుబ్బయ్య, యర్రగొండపాలెం మండలం అధ్యక్షుడు పండ్ల బ్రహ్మయ్య గౌడ్, మండల యువజన సంఘం అధ్యక్షుడు ముతుకూరి వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు యాపర్తి వెంకటకష్ణ, ఆంజనేయులు, షేక్ నాగూర్ వలి, పోలూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ' బాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని నెన్నూరుపాడు, తాటాకులపాలెం గ్రామంలో బాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ, బాబుతో నేను అను కార్యక్రమం మంగళవారం టిడిపి జిల్లా నాయకులు చెన్నారెడ్డి సరసారెడ్డి, నెన్నూరుపాడు గ్రామ నాయకుడు తిప్పారెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన మ్యానుపెస్టు కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం, రెండు గ్రామ నాయకులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నైట్రోజన్ గాలి పంపును ప్రారంభిస్తున్న దృశ్యం

నైట్రోజన్ గాలి పంపు ఏర్పాటు

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని టంగుటూరు రోడ్డులో ఉన్న భారత్ పెట్రోలియం బంకులో నూతనంగా నైట్రోజన్ గాలి పంపు ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న గాలి పంపు వలన బండి ఎటువంటి లేకపోగా ప్రస్తుతం ఏర్పాటు చేసిన నైట్రోజన్ గాలి పంపు వలన రిమ్‌లు నిత్యం మన్నెకగా ఉంటాయని పెట్రోల్ బంకు నిర్వాహకులు తెలిపారు. ఈ గాలి పంపు యూనిట్‌ను స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకులో వాహన యజమానులకు ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం వలన వాహనదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు. 24 గంటలు యూనిట్ వాడకంలో ఉంటుందని ఉచితంగానే గాలి నింపుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం తొలగించొద్దు

హైకోర్టు స్టే

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడే ఉంచాలని, ఎట్టి పరిస్థితులలోనూ తొలగించవద్దని దళిత సంఘాలు ఆందోళనలు చేస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో చెరుకుపల్లికి చెందిన గురిందపల్లి సిద్ధార్థ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. రోడ్ల ఆక్రమణ తొలగింపు అంటూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం అక్రమమని, ప్రభుత్వం ఏ నిబంధనలూ పాటించకుండా తొలగిస్తోందంటూ సిద్ధార్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు పాటించకుండా తొలగించే ప్రయత్నాలు చేస్తోందని న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ హైకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో విగ్రహాన్ని తొలగించకుండా హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చి, విచారణను గురువారానికి వాయిదా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం రికార్డులు సమర్పించాలని వారు ఆదేశించారు.

శంకుస్థాపన పనుల్లో పాల్గొన్న నాయకులు

అభివృద్ధి పథంలో గ్రామీణ ప్రాంతాలు

ప్రజాశక్తి-రేపల్లె

గ్రామీణ ప్రాంతాలన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని వైసిపి పేటేరు గ్రామ ఇన్‌ఛార్జి కనపర్తి రవికిరణ్ అన్నారు. తూర్పు వైపు 12వ వార్డు వెల్లటూరు సుబ్బయ్య ఇంటి దగ్గర రోడ్డు మంజూరయిందని తెలిపారు. గ్రామంలో 4 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకర్‌రావు, కనపర్తి రవికిరణ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కనపర్తి రవికిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారం మహోన్నతమైనదని అన్నారు. త్వరలోనే గ్రామంలోని మిగతా రోడ్లకు కూడా నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి నిధులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు చొరవతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాసరి పుష్పకుమారి, వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్, వైసిపి ఇన్‌ఛార్జి, కనపర్తి రవికిరణ్, గ్రామ సెక్రెటరీ దాసరి పుష్ప కుమారి, యార్లగడ్డ దశరథ రామయ్య, డొక్కు రామకోటేశ్వరరావు, కందుల శివ పార్వతి, వార్డ్ సభ్యులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏరియా గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు 'పికేఆర్' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-కర్లపాలెం

ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ అండర్-19 కబడ్డీ పోటీలలో పికేఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి పి మణికంఠ ఎంపికైనట్లు కళాశాల పిడీ వెంకట్ తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ నెల ఆరో తేదీన చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా కబడ్డీ పోటీలలో కర్లపాలెం మండలంలో ఉన్న పీకేఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయిన సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డీజే నాయుడు రెడ్డి కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో కబడ్డీ పోటీలలో ఎంపికైన విద్యార్థికి అధ్యాపక బృందం అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా పికేఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డిజే నాయుడురెడ్డి మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ సెలక్షన్ పోటీలలో కళాశాల విద్యార్థి పాల్గొంటారని తెలిపారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యమే సిఎం లక్ష్యం

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 2 కోట్ల కుటుంబాలకు వైద్యసేవలు • సరైన సమయంలో వైద్య పరీక్షలు ముఖ్యం • రాజ్యసభ సభ్యులు మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

ఎన్‌టిఆర్ పాటు పాల్గొన్న

ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరూ 'సద్వినియోగం చేసుకుని సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించు కోవాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం స్థానిక అయోవా గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పాల్గొన్నారు. తొలుత క్యాంపులో వైద్యసేవలు పొందుతున్న ప్రజలతో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆత్మీయంగా మాట్లాడారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందచేస్తున్న పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సరైన సమయంలో ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ముఖ్యమని, విపత్కర సమయాల్లో అప్పటికప్పుడు చేయించుకుంటే కుటుంబ పెద్దను కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి వైద్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష లాంటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి 15 రోజులకు ముందే వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారని, అంతేకాక క్యాంపులు ఏర్పాటుపై ఇచ్చిన సైతం ప్రజలకు తెలిపి వారికి ఆరోగ్య సేవలు పొందేలా సహకారం అందించారని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జగన్నన ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరు రకాల పరీక్షలతో పాటు కంటి సంబంధిత పరీక్షలు సైతం నిర్వహిస్తారని, సంబంధిత విభాగానికి చెందిన స్పెషలిస్టు వైద్యులను ఈ జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ప్రతి గ్రామంలో వైద్యసేవలు అందిస్తున్నారని అన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తొలి ఆరు నెలల కాలంలో ఎన్నికల సమయంలో హామీలను అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేసుకుంటూ వచ్చారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం తప్పనిసరిగా అందచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డినే ప్రజలంతా కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్తా, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డ రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ బి విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మండలంలోని ఓలేరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచి మెరుగు రంగారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ డివి లలిత కుమారి జెడ్పిటిసి టి ఉదయభాస్కరి లు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు గ్రామీణ ప్రాంతంలో ఎంతోమందికి ఉపయోగపడుతున్న అన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా ఏడు రకాల వైద్య పరీక్షలు చేపడుతున్నారని, వైద్యశాలలకు వెళ్లలేని అనేకమంది రోగులుకు ఈ శిబిరం ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. వెల్లటూరు పిహెచ్‌సి వైద్యులు సిహెచ్ రామలక్ష్మి ఆధ్వర్యంలో మరి కొంతమంది వైద్య నిపుణులతో ఈ శిబిరం నిర్వహించారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో రోగులకు వైద్యం ఇంటి వద్దకే అందే విధంగా చర్యలు చేపట్టటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, మండల తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంఈఒలు పులి లాజర్, నీలం దేవరాజ్, ఈవోపీఆర్డి ఊహారాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని వేటపాలెం సచివాలయం-1లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు నిరుపేదలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. గ్రామ గ్రామాన ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఏడు రకాల పరీక్షలు, సుమారు 2,000 రూపాయల విలువైన మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాల్చిన సందర్శించి పౌష్టికాహారాన్ని రుచి చూసి అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రశంసించారు. అనంతరం ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జె రాజాదెబోరా, ఎంపీడీవో రూతమ్మ, తహశీల్దారు అశోకవర్ధన్, ఏపిఎం శ్రీనివాసరావు, డాక్టర్ బాలరాజు, పంచాయతీ కార్యదర్శి శవనం రాజశేఖర్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, జిడుగు మస్తాన్‌రావు పాల్గొన్నారు.

చినగంజాం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కే స్వరూపరాణి అన్నారు. మండల పరిధిలోని పల్లెపాలెం సచివాలయంలో మంగళ వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ మణి ఎంపిడిఓ, కె స్వరూప రాణి, తహసీల్దార్ పి పార్వతి, ఈఓఆర్‌డి ఎన్‌వి జీకే మూర్తి, ఎంఈఓ-2 కోటేశ్వరరావు, చిన్నగంజాం డాక్టర్ విజయ భాస్కర్, సాయి చరణ్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు హాజరయ్యారు.

కర్లపాలెం: రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాంక్షిస్తున్నారని బాపట్ల శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. మంగళవారం కర్లపాలెం మండలం బుద్దాం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ వివరించాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం తనకు రెండు కళ్లుగా భావిస్తూ సువర్ణ పాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వం మరింత బలోపేతం చేయడానికి మీ వంతు కృషి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేశవ నారాయణ, ఎంపిటిసి గొర్ల కమల, జడ్పిటిసి వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు, చింతాయపాలెం ఎంపీటీసీ రాథంశెట్టి లక్ష్మణ్, నాయకులు మార్పు బెనర్జీ, కాకర్లపూడి హరిబాబు రాజు, బుల్లెట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బంది సామర్థ్యం పెంపుదలపై శిక్షణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

శిక్షణలో మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ

ప్రకృతి వ్యవసాయ రంగంలో పనిచేసే సిబ్బందికి సామర్థ్య పెంపుదలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా శిబిరంలో బాపట్ల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని, మన చుట్టూ పరిసర ప్రాంతాల్లో లభించే ఆకులు అలములతో కషాయాలు తయారు చేసుకుని పురుగు, దోమ నివారణకు పిచికారీ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన వరి పంటకు నాము తెగులు, ఆకుముడత, చూడు దోమ వంటి తెగుళ్ల సోకాయని, రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం వలన ఖర్చు భారం పెరుగుతుంది తప్ప నివారణ పూర్తిస్థాయిలో జరగదని అన్నారు. ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను పండించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, దానికి గాను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచనలు పాటించి ఇంటి వద్దనే కషాయాలు తయారు చేసుకోవచ్చు అన్నారు. అలాగే సిబ్బంది కూడా రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు అందిస్తూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌ఎంపి మోహన్, ఎన్‌ఎఫ్‌ఎ, ఎంటిలు, వైఎస్సార్ క్రాంతి పథం సీసీలు, వివోఏలు, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఆధునీకరణ: ఎస్ఈ

ప్రజాశక్తి-రేపల్లె

మాట్లాడుతున్న ఎస్ఈ మురళీకృష్ణ

కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో విద్యుత్తు లైన్లను ఆధునీకరణ పనులు చేపట్టినట్లు జిల్లా విద్యుత్ శాఖాధికారి (ఎస్ఈ) మురళీకృష్ణ తెలిపారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీ వ్యాంపుడు డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డిఎఫ్ఎఫ్) పథకం ద్వారా 33 కెవి లైన్లు రెండు, 11 కెవి లైన్లు రెండు వేస్తున్నట్లు తెలిపారు. పాత విద్యుత్ లైన్లకు అనుసంధానంగా ఈ లైన్లు వేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని ఇసుకపల్లి 130 కెవి సబ్ స్టేషన్ నుంచి పేటేరు సబ్ స్టేషన్‌కు ఒక లైను, మండలంలోని పోటుమేరక సబ్‌స్టేషన్ వరకు మరొక విద్యుత్ లైన్ మంజూరు అయినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి పాత లైన్లు ఉంటే వాటిని మార్చుతున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కండక్టర్లు మార్చటం, స్టార్ రేటింగ్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఆధునీకరణ చేయటం ద్వారా నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు విద్యుత్ శాఖ ఏడిఏ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న డిపిఒ నారాయణరెడ్డి

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మద్దిపాడు

పేద ప్రజలకు జగనన్న సురక్షతో గ్రామాల్లోనే వైద్యం అందుతుందని జిల్లా పంచాయతీ అధికారి జివి.నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేలటూరులో మంగళవారం ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ డాక్టర్ వై.మనోజ్ఞ, డి.శ్రీనివాసరావు, మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు ఆనంద మోహన్, శ్రవణ్ కుమార్, జగదీష్ బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వే పరిశీలన

గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి పరిశీలించారు. సిబ్బందికి సర్వే గురించి అవగాహన కల్పించి రోవర్‌తో కొలతలు తీసి చూపించారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ సుజాత

ఆదర్శ గ్రామంగా సంకువాణిగుంట ఎంపిక

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలంలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద ఆదర్శ గ్రామంగా సంకువారిగుంట (పాయకారి కండ్రిక) ఎంపికైంది. ఈ నేపథ్యంలో కొత్తపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సంకువారిగుంటలో అభివద్ధి పనుల పురోగతి గురించి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో పి.సుజాత మాట్లాడుతూ పథకానికి సంబంధించిన 10 డొమైన్స్‌లో పొందుపరిచిన 50 ఇండికేటర్ల గురించి వివరించారు. కాంపొండెంట్స్‌లో తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, సంపూర్ణ పోషణ, హౌసింగ్, ఎలక్ట్రిసిటీ, అంతర్గత రోడ్లు, సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్, డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్ మరియు స్కిల్ డెవలప్మెంట్‌కు సంబంధించి వివరించారు. కార్యక్రమంలో ఏఈ పీఆర్ శేషగిరిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీరెడ్డి, ఎంపీడీవో పి.సుజాత, ఈవోఆర్‌డి ఎ.బాలచెన్నయ్య, పంచాయతీరాజ్ ఏఈ శేషగిరిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వంశీరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్, ఏపీవో రత్న జ్యోస్న, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

పేదలకు అండగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పేద ప్రజలకు నిత్యం తోడుగా ఉండే జగనన్న ఆలోచనలకు అనుగుణంగానే తాము కూడా నిత్యం పేదలకు, వద్ధులకు అండగా ఉండాలని సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు జగనన్న ఫౌండేషన్ ఛైర్మన్ వారా వీర్రాజు అన్నారు. జగనన్న ఫౌండేషన్ తరుపున మంగళవారం కనపర్తి గ్రామంలోని ప్రియదర్శిని వద్ధాశ్రమంలోని వద్ధులకు ఉచితంగా దుప్పట్లు, కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వారా వీర్రాజు మాట్లాడుతూ ఈ జగనన్న ఫౌండేషన్ ద్వారా బాలినేని ఆశీస్సులతో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇకపై భవిష్యత్‌లో కూడా ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కన్నా రాధ, నాయకులు గోపిరెడ్డి, పాకల వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత

- ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..
- సంబంధం లేని దుకాణాలను కూడా మూసేసి వ్యాపారుల పరుగులు

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువుల నిర్మూలన కేవలం ఫుడ్ సేఫ్టీ అధికారులది మాత్రమే కాదని.. అది ప్రతి పౌరుడూ తమ బాధ్యతగా భావించాలని జిల్లా ఆహార భద్రత అధికారి గరికపాటి ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో టంగుటూరులోని పలు హోటల్స్, టీ స్టాల్స్ పై అధికారులు దాడులు చేసి ఆహార పదార్థాల నాణ్యతలను పరిశీలించారు. తొలుత పలు అల్పాహార హోటల్స్‌లో తనిఖీలు చేసి అక్కడ ఆహార పదార్థాల నాణ్యత, పదార్థాల తయారీకి వినియోగించే నూనె నాణ్యతలను పరిశీలించి వాటి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు తరలించారు. అనంతరం టీ స్టాల్‌ను పరిశీలించిన అధికారులు సమోసా తయారీకి ఉపయోగించే నూనె నాణ్యతను ఎలక్ట్రానిక్ మీటర్ ద్వారా పరిశీలించారు. వినియోగదారులకు అందించే టీ పౌడర్, ఇతర పదార్థాల నాణ్యతను చూశారు. టీ కోసం వినియోగించే పాల ప్యాకెట్లను ప్యాకెట్స్‌తో సహా స్టవ్‌పై ఉడికించడాన్ని చూసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్యాకెట్స్‌తో సహా పాలను ఎందుకు ఉడికిస్తున్నారని సదరు టీ స్టాల్ నిర్వాహకులను ప్రశ్నించగా వారు నీళ్ల

నూనెను పరిశీలిస్తున్న అధికారులు

నమిలారు. ఇది చాలా ప్రమాదకరమని, ప్యాకెట్స్‌తో సహా పాలను ఉడికించడం వలన సదరు ప్యాకెట్ల లోని ప్లాస్టిక్ పాలలో కలిసి వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించి.. ఉడికించిన ప్యాకెట్లలోని పాలను కింద పారబోశారు. కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి ప్రభాకర రావుతో పాటు ఒంగోలు ఫుడ్ సేఫ్టీ అధికారి బి నరసింహుడు, సిబ్బంది పాల్గొన్నారు.

సంబంధం లేని దుకాణాలూ మూసివేత..

జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు టంగుటూరులో తనిఖీలు చేస్తున్నారన్న సమాచారం పట్టణమంతా వ్యాపించింది. దీంతో కేవలం నిమిషాల వ్యవధిలోనే హోటల్స్‌తో పాటు బేకరీ, స్వీట్ షాపులు, కూరగాయలు, కిరాణా షాపులు, చికెన్ దుకాణాలతో పాటు ఫుడ్ సేఫ్టీకి ఎలాంటి సంబంధం లేని బట్టల దుకాణాల వ్యాపారులు కూడా తమ దుకాణాలను కూడా మూసివేసి పరుగులు తీయడం ప్రజలను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది.

దళితుడి భూమి అతనికే ఇప్పించండి

మంత్రి సురేష్‌ను కోరిన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమగ్ర విచారణ జరిపి దళితుని భూమి అతనికే ఇప్పించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ కోరారు. స్థానిక కలెక్టరేట్ జిల్లా ఎస్‌పి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురామ్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి జి.తిరుపతయ్య కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముండ్లమూరు మండలం మారెళ్ళ పంచాయితీ, గంగన్న పాలెం గ్రామానికి చెందిన తంగిరాల యలగంటి గత 30 సంవత్సరాల నుండి సర్వేనెంబర్ 45/5లో ఎకరా భూమిని తూర్పు కంభంపాడు గ్రామంకు చెందిన కనగాల

మంత్రికి అర్జీ ఇస్తున్న రఘురాం

రామారావు దగ్గర కొనుగోలు చేసి నేటికీ సాగులో ఉన్నాడన్నారు. నేడు కనగాల రమాదేవి డబ్బులు ఇస్తేనే మీకు రిజిస్ట్రేషన్ చేస్తామంటూ దళితుడిని భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ఈ విధంగా దళితులపై దౌర్జన్యానికి, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో దళితులు సాగు చేసుకున్న భూములపై కన్నులు వేసిన భూబకాసురులు, పెత్తందారులు దళితులపై పెద్దఎత్తున దాడులకు తెగబడుతున్నారన్నారు. వీరి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని నోరులేని దళితులకు అండగా నిలవాలని వారు కోరారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న అత్యాచారాలపై సమగ్ర విచారణ జరిపించాలని రిలీఫ్ వెంటనే ఇవ్వాలని వారు కోరారు. అనంతరం కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో కెవిపిఎస్, జిఎంపిఎస్ నాయకులు, బాధితులు ఉన్నారు.

'జలజీవన్' అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో ఇటీవల జలజీవన్ పనులకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు అభియోగాలు రావడంతో మంగళవారం ఉన్నతాధికారులతో గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. రూ.55 లక్ష లతో చేపట్టిన జలజీవన్ మిషన్‌లో అవకతవకలు జరిగినట్లు పత్రికల్లో కథనాలు వచ్చాయి. దీంతో కలెక్టర్ దినేష్‌కుమార్ నివేదిక అందజేయా లని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో రూ.3500 కట్టిన వారికి కనెక్షన్లు ఇచ్చారని, తీర్మానాలు కూడా ఎవరికీ తెలియకుండా చేశారని, వాటిని తేల్చాలని గ్రామస్తులు వారి దృష్టికి తీసుకొచ్చారు. విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. విచారణలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ 53 కుళాయిలు మంజూరు చేయడంలో అవకతవకలు జరిగినట్లు తమ దష్టికి రావ డంతో ఈ విచారణ చేపట్టినట్లు తెలి పారు. విచారణలో గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, డిఈ టి. చంద్రశేఖర్, ఏఈ వెంకటేశ్వర రావు, నాయకులు మాదాసు రాంబాబు, ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, కాట్రగడ్డ చంద్రబాబు, తూబాటి శ్రీకాంత్, జాన్సన్, శ్రీనివాసరావు, కార్యదర్శి హరిబాబు, జూనియర్ అసిస్టెంట్ శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన జ్యోతుల అనిల్, గౌరి దంపతుల కమార్తె హాసినీ పుట్టినరోజు సందర్భంగా ఒంగోలులోని బొమ్మరిల్లు అనాథా శ్రమానికి రూ.10 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం అక్కడే చిన్నారుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

మానసిక ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మానసిక ఆరోగ్య టీమ్ సభ్యులు జిల్లా జైలులో ఖైదీలకు మానసిక ఆరోగ్యంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక వ్యక్తికి గల మానసిక జబ్బును ప్రాథమిక దశలోనే గుర్తించగలిగితే సరైన చికిత్సతో నయం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ వరుణారెడ్డి, క్లినికల్ సైకాలజిస్ట్ ఎస్.ఏడుకొండలు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రిలీఫ్ చెల్లింపు కోసం రూ.50 కోట్లు విడుదల చేయాలి

- మంత్రి సురేష్‌ను కోరిన నీలం నాగేంద్ర

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ కేసులలో బాధితులకు రిలీఫ్ మంజూరు చేసేందుకు తక్షణమే 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని మంత్రి ఆదిమూలపు సురేష్‌ను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు. మంగళవారం ఒంగోలు వచ్చిన మంత్రి సురేష్‌ను నీలం నాగేంద్ర తో పాటు దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నేత తానికొండ ఆనంద్ కలిశారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రితో మాట్లాడి నిధుల్ని తక్షణమే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి కేసులలో రిలీఫ్, పునరావాస చర్యలు సక్రమంగా త్వరితగతిన అమలయ్యేలా ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటామన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

జిల్లా స్థాయి టీమ్‌కు ఎంపికయిన క్రీడాకారులు బాగా శిక్షణ పొంది రాష్ట్ర స్థాయి క్రీడల్లో బాగా రాణించాలని అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి అన్నారు. అండర్-14 బాలుర హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికయిన ప్రకాశం జిల్లా జట్టు బాలురకు అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నుండి శిక్షణా శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంను ప్రారంభించిన ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి క్రీడాకారులను అభినందించి రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించేలా శిక్షణ పొందాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కష్ణ, బ్రహ్మయ్య, లీలాకుమారి పాల్గొన్నారు.

మహిళామార్ట్ సందర్శన

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల కేంద్రమైన మద్దిపాడు త్వరలో ప్రారంభించనున్న వైయస్సార్ చేయూత మహిళమార్టును డిఆర్‌డిఎ వైఎస్‌ఆర్ క్రాంతి పథం ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ మంగళవారం సందర్శించారు. మార్ట్‌లో సర్దుతున్నటువంటి స్టాక్‌ను తనిఖీ చేసి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ యం.విజయమ్మ, డిపియం చేయూత జి.రాంబాబు, ఏ.పి.యం బి.నరేంద్ర కుమార్, మహిళా మార్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కేజియ, జ్యోతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు దివ్యవాణి, కోమలి, నాగేంద్ర సీసీలు మూర్తి, మోహనరావు, స్వర్ణలత, అకౌంటెంట్ జీ.వెంకటరత్నం, మేరీ, శకుంతల, వి.ఓ.ఏలు, ప్రేమానాందం, సందీప్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

సాగు సగమే..

ఏపుగా పెరిగిన కంది పైరు

- వర్షాభావంతో తగ్గిన విస్తీర్ణం
- ఎండుతున్న పంటలు

పజాశక్తి, దర్శి

ఈ ఏడాది పంట సాగుకు వాతావరణ అనుకూలించలేదు. వర్షాలు కూడా సక్రమంగా పడలేదు. దీంతో 62.9 శాతం మేర పంటలు సాగయినట్లు దర్శి ఏడిఎ బాలాజీ నాయక్

నీరు లేక వాడుతున్న పైరు

తెలిపారు. ఈ ఏడాది దర్శి వ్యవసాయ శాఖ సబ్‌డివిజన్ పరిధిలోని 8 మండలాల్లో 70,275 హెక్టార్లను గాను 44,226 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగైనట్లు తెలిపారు. అత్యధికంగా కంది, పత్తి, వరి, సజ్జ, మిరప పంటలు రైతులు సాగు చేసినట్లు ఆయన తెలిపారు. దర్శి సహాయ సంచాలకుల కార్యాలయం పరిధిలో దర్శి మండలంలో 12,079 ఎకరాలకు గాను 6, 524 ఎకరాల్లో పంటలు సాగైనట్లు తెలిపారు. కురిచేడు మండలంలో 8, 595 గాను 4,235, దొనకొండ మండలంలో 8,533గాను 6,863, పొదిలి మండలంలో 11,076 గాను 7,445, కొనకనమిట్ల మండలంలో 7,476గాను 5,184, మర్రిపూడి మండలంలో 8,552 గాను 4,615, ముండ్లమూరు మండలంలో 7,954 గాను 4,238, తాళ్లూరు మండలంలో 6,019 గాను 5,122 హెక్టార్లలో పంట సాగైనట్లు తెలిపారు. కంది 42,449 హెక్టార్లకు గాను 22, 810 హెక్టార్లలో సాగైనట్లు తెలిపారు. పత్తి పంట 7,179 హెక్టార్లకు 4,798 హెక్టార్లు, వరి 2,848 హెక్టార్లను గాను 2,849 హెక్టార్లలో బోర్ల కింద సాగైనట్లు తెలిపారు. సజ్జ 3,011 హెక్టార్లకు గాను 2,002 హెక్టార్లు, మిర్చి 3, 916 హెక్టార్లకు గాను 6, 002 హెక్టార్లలో సాగైనట్లు తెలిపారు. ఈ ఏడాది సాగర్‌లో నీరు లేనందున దర్శి ప్రాంతంలో నాలుగు లక్షల ముప్పైవేల ఎకరాలకు పైగా మెట్ట పైర్లు వేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ పాటికే దాదాపుగా వరి సాగు చేసే రైతులు ఖరీఫ్‌లో 50 శాతం పైగా మెట్ట పైర్లు సాగు చేసినట్లు తెలిపారు. వర్షాలు పడితే రబీకి అనువైన పంటలుగా మినుము, శనగ, పొగాకు, పత్తి సాగు చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. వర్షాలు సక్రమంగా లేనందున ఈ పాటికే సాగు చేసిన పంటలు వాడు మోహం పెట్టినట్లు తెలిపారు. దీంతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు.

డీప్ బోరును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల

డీప్‌బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని నేతపాలెంలో సుమారు 10 సంవత్సరాల క్రితం వేసిని డీప్ బోరు వట్టిపోయింది. ఆ బోరుకు టిడిపి నాయకులు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు శామంతపూడి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో డీప్ బోర్‌కు మరమ్మతులు చేయించారు. ఈ డీప్ బోరును మాజీ ఎమ్మెల్యే కందులనారాయణ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటూరి వెంకట నారాయణబాబు, యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎస్‌కె.రసూల్, యాసిన్, సయ్యద్ ఇమాం సాహెబ్, కాటూరి శ్రీను పాల్గొన్నారు.

సజ్జలతో దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి

సజ్జలను కలిసిన దుగ్గెంపూడి

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారులు సజ్జల రామకష్ణరెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో పొదిలి మండల వైసిపి కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొదిలి మండలంలో వైసిపి స్థితిగతులు, ఇతర విషయాల గురించి చర్చించినట్లు సమాచారం

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-పొదిలి

క్రికెట్ బెట్టింగ్, ఇతర జూదాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ వెంకట సైదులు హెచ్చరించారు. గత రెండు రోజులుగా పట్టణంలోని దుకాణాలను విస్తతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ దుకాణాల దగ్గర క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందన్న సమాచారం ఉందన్నారు. నిందితులను గుర్తించి వారిపై సస్పెక్ట్ షీట్ తెరుస్తామని ఆయన హెచ్చరించారు.

బాలినేనిని కలిసిన ముత్యాల

ప్రజాశక్తి- సిఎస్‌పురం

బాలినేనితో ముత్యాల

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలి నేని శ్రీనివాసులరెడ్డిని వైసిపి కనిగిరి నియోజకవర్గ నాయకుడు, సిఎస్.పురం మండలం అయ్యలూరి వారిపల్లె సర్పంచి ముత్యాల భారతి నారాయణ రెడ్డి మంగళ వారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి సర్పంచి బాలినేనికి వివరించారు. అనంతరం నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

టిటిడి కల్యాణ మండపానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

పాత శింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే కళ్యాణ మండపానికి స్థల పరిశీలన మంగళవారం నిర్వహించారు. టిటిడి ఇంజినీరింగ్ విభాగం అధికారులు దేవస్థానాన్ని సందర్శించి అక్కడ కల్యాణ మండపం నిర్మాణానికి అవసమైన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఆలయ చైర్మన్ పామర్తి మాధవరావు, కార్యదర్శి పి కష్ణవేణి, ప్రధాన అర్చకులు ఉదయగిరి లక్ష్మీ నరసింహ చార్యులు, కమిటీ సభ్యులు గోకరాజు పాపయ్య నాయుడు, మట్టా సుబ్బారావు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న లోకేశ్వరరావు

ఓటరు జాబితాపై సమావేశం

ప్రజాశక్తి-దర్శి

ఓటర్ల జాబితా సవరణకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లోకేశ్వరరావు కోరారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటరు జాబితాల్లో మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీల నాయకులు సహకరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టే వెంకటేశ్వర్లు, వైసిపి నాయకుడు రవి, సిపిఐ నాయకుడు కరుణానిధి, జనసేన నాయకుడు పాపారావు, బిజెపి నాయకుడు శ్రీనివాసరావు, డీటీ రవిశంకర్, రామారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని ఇమ్మడి చెరువు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు తెలిపారు. సంతనూతలపాడు మండల పరిధిలోని పేర్నమిట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి త్రో బాల్ పోటీల్లో ఇమ్మడిచెరువు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో తగరం టైటాన్, ముక్కు ప్రసాద్‌రెడ్డి, అండర్-17 బాలుర విభాగంలో గణాలారా వెస్లీ, రాచకొండ మనోహర్, పరిశపోగు చందు, తగరం సంజయ్‌బాబు, తోకల వెంకటరమణ, అండర్-17 బాలికల విభాగంలో పోలిబోయిన అల్లూరమ్మ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు, పీడీ ఎం.మల్లికార్జున, పిఇటి కె.అప్పారావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

సిపిఎం సీనియర్ సభ్యుడు కోటయ్య మృతి

ప్రజాశక్తి- ఒంగోలు

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం కొప్పోలు శాఖ సీనియర్ సభ్యుడు కామ్రేడ్ నల్లగట్ల పెద్ద కోటయ్య (87) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. కోటయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తె కరోనా సమయంలో మృతిచెందింది. కోటయ్య రజక వత్తిదారుడుగా స్వయం కృషితో జీవనం సాగించారు. పెత్తందారీ పోకడలు, ఫ్యూడల్ సంస్కృతిని వ్యతిరేకించారు. తన చివరి శ్వాస వరకూ సిపిఎంలో సభ్యుడిగా కొనసాగారు. కోటయ్య మృతి సిపిఎం కొప్పోలు శాఖ సంతాపం తెలిపింది. వారి కుటుంబ సభ్యు లకు సానుభూతిని తెలియజేసింది. కోటయ్య మృతదేహాన్ని సిపిఎం సీనియర్ నాయకులు బొడపాటి రాఘవరావు, మధిర ఆది నారాయణ, గంగాడి నాగేశ్వరరావు, ముచ్చు వెంకటరావు తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. కోటయ్యకు బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కోటయ్య (ఫైల్)

ప్రజాశక్తి
బుధవారం 11 అక్టోబరు 2023

అక్రమ కేసులకు భయపడేది లేదు

ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం: అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని, స్కిల్ డెవలప్ మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరొకటి కేసులు పెడుతున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. టీడీపీ హయాంలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా గుండెలు బాదుకున్నారని, కానీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్నా 600 రూపాయిల అవినీతిని కూడా నిరూపించలేక పోయారని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారు, కానీ జగన్ రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా లేకుండా చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు నెలకు రూ.149కే ఇంటికి ఇంటర్నెట్, ఫోన్, టీవీ ఛానళ్ల సౌకర్యం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని కొనియాడారు. కేసులు పెట్టించడంలో ప్రపంచంలోనే జగన్‌రెడ్డి రికార్డులు సృష్టిస్తున్నాడని అన్నారు. ఈ అక్రమ కేసులకు భయపడేది లేదు, తగ్గేదేలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి సంక్షోభాలు కొత్త కాదని, ఎంత అణచాలని చూస్తే అంతకు అంత ఎగసిపడతామని అన్నారు. ఇది అన్నగారు పెట్టిన పార్టీ అని, ప్రతి కార్యకర్త బొబ్బిలిపులిలా దూసుకుపోతూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కారంచేడులో చెవిలో పూలతో టిడిపి దీక్షలు

వేటపాలెంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎంఎం కొండయ్య

వేటపాలెం: నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని చీరాల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. మంగళవారం వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని అనుమల్లి పేటలో అమరలింగేశ్వర చౌడేశ్వరి దేవస్థానం గంగ పార్వతి అమరలింగేశ్వర దేవస్థానంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే చంద్రబాబు నిర్దోషిగా విడుదలవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు నాసిక వీరభద్రయ్య, బొగ్గుల పార్థ సారథి, గుత్తి ప్రసాదరావు, జనార్దన్‌రావు పాల్గొన్నారు.

కారంచేడు: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును, రిమాండ్‌ను వ్యతిరేకిస్తూ చెవిలో పూలు పెట్టుకొని దీక్షలు జరిగాయి. కారంచేడు గ్రామ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరుగుతున్న నిరసన దీక్షలు 32వ రోజుకు చేరాయి. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం జరిగింది. మేము సైతం బాబు కోసం అంటూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర మహిళా నాయకులు పాతూరి ఆదిలక్ష్మి, పోతిని వెంకటేశ్వర్లు, హనుమంతురావు, బోయిన శ్రీను, ఆకుల లక్ష్మి సరసు సుధారాణి, ఝాన్సీ, దగ్గుపాటి లక్ష్మి నాగమణి, వెంకటరత్నం, సునీత, మల్లీశ్వరి, పునాటి లక్ష్మీ నారాయణ, బొడావుల రామచంద్రరావు, శివ, జాలయ్య పాతూరి శివరాం, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదని, అరాచక పాలనపై ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అధినేత చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేమనే భయంతో, ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసు బనాయించారని ఆరోపించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ఏపీలో ఆటవిక పాలన సాగుతోందని మండిపడ్డారు. పరాకాష్టకు చేరిన జగన్ వికృత చేష్టలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజల మద్దతు తెలుగుదేశం పార్టీకి ఉందని అన్నారు. జగన్ చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించడానికి బుధవారం నుంచి ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని ఏలూరి తెలిపారు. వైసీపీకి త్వరలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఏలూరి హెచ్చరించారు.

బాపట్ల: ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారు. జగన్ రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. వైసీపీ పాలనలో నేరస్తులు బయట తిరుగుతుండగా నిరపరాధులు జైల్లో ఉంటున్నారన్నారు. ఈ అరాచకపు పాలనను అంతం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నరేంద్రవర్మ అన్నారు.

బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి-పర్చూరు

యువకులను భ్రమ పెడుతూ అధిక మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ఆశ పెడుతూ క్రికెట్ బెట్టింగులతో అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని పర్చూరు ఎస్ఐ పర్చూరు మండల ప్రజలను, యువకులను హెచ్చరించారు. ఐసిసి క్రికెట్ ప్రపంచ కప్ 2023 జరుగుతున్న నేపథ్యంలో మండలంలో పోలీస్ నిఘాను బలపరచి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. బెట్టింగ్ అంటూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏపి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తామని ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు.

ఆనందం-విలువలు కలిసుంటాయి

ప్రజాశక్తి-అద్దంకి

హ్యాపీనెస్ ఇన్ లైఫ్ అనే అంశంపై చర్చిస్తున్న దృశ్యం

ఆనందం-విలువలు కలిసిమెలిసి ఉంటాయని సింగర కొండ కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి మోహనరావు అన్నారు. ఈ కళాశాలలో హ్యాపీనెస్ ఇన్ లైఫ్ అనే అంశంపై ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి మోహన్‌రావు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆనందం, అనుభూతి కలిగిన వారికి మిగతా సంపదలన్నీ ధూళివలె, విలువ లేనివని అనిపిస్తాయని అన్నారు. కార్యక్రమం రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన రిటైర్డ్ లెక్చరర్ ఎం మాధవరావు మాట్లాడుతూ మానవ జీవిత లక్ష్యం సంతోషంగా జీవించడమేనని, దానికి సరైన అవగాహన, సరైన ఆలోచన అవసరమని, కుటుంబంలో విలువలు ముఖ్యమని, సమాజంలో న్యాయం అవసరమని, అన్నిటికంటే ముఖ్యంగా విశ్వంలో మనం ఒక భాగం అని గుర్తించాలని అన్నారు. అప్పుడే సమర్ధవంతంగా ఉంటామని, నిరంతరం సంతోషంగా జీవిస్తామని తెలిపారు. సుకుమార్ ఎకనామిక్స్ లెక్చరర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి రూపొందించిన మానవ సంతోష సూచికను గురించి దానిలోని అంశాలను గూర్చి విపులంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

15 నుంచి నవరాత్రులు ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

నవరాత్రులు జరగనున్న ఆలయం

మండలంలోని పట్టణ కేంద్రంగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ దేవస్థానం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కమిటీ ఆధ్వర్యంలో దసరా సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి 24 వరకు శరన్నవరాత్రులు ఘనంగా జరగనున్నాయి. ప్రతిరోజూ ఊరేగింపు, సంకీర్తన, సాంఘిక నాటకాలు, సంగీత విభావరి, కోలాట ప్రదర్శన, బుర్రకథ, శాంతి కళ్యాణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. దాతల సహకారంతో 50 లక్షల రూపాయలతో దేవస్థాన కళ్యాణ మండపం ఆధునీకరించి ఏసి కళ్యాణ మండపంగా రూపుదిద్దుతున్నారు. దసరా పండుగ సందర్భంగా ఏసి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం జరుపుతామని దేవస్థాన అధ్యక్షులు సాబినేని లలితబాబు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రతి రోజూ వెయ్యి మంది ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉభయదాతలకు ప్రతి రోజూ రెండు వందల మందికి లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తారు. శేషవాహనం, గజవాహనం ఇలా నిర్ణయించిన వాహనాలపై గ్రామోత్సవాలు నిర్వహిస్తారు. డ్యాన్స్ బేబీ డాన్స్ పోటీ ఈ నెల 21,22 తేదీల్లో జూనియర్స్, సీనియర్స్ డాన్స్ బేబి డ్యాన్స్ పోటీలు దేవస్థానం వద్ద ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

నాలుగు దశాబ్దాలుగా ఉత్సవాల నిర్వహణ

సాబినేని లలితబాబు, దేవస్థానం అధ్యక్షులు, వేటపాలెం

40 ఏళ్ల నుంచి దేవస్థానం వద్ద దసరా నవరాత్రులు నిర్వహిస్తున్నాం. మూడు తరాల నుంచి తమ పెద్దలు సంప్రదాయంగా నిర్వహిస్తున్నారు. వారి బాటలోనే కమిటీ సభ్యుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటాం. ప్రస్తుతం నవరాత్రుల్లో నిర్వహించే ఉత్సవాలు తిలకించడానికి దూరప్రాంతాల వారు సైతం వస్తుంటారు. ప్రాచీన బుర్రకథలు, సాంఘిక, పౌరాణిక నాటకాల కళాకారులను స్థానికంగా ఉన్న కళాకారులను ప్రోత్సహిస్తామన్నారు. దాతల సహాయ సహకారాలతో దేవస్థానాన్ని అభివృద్ధి పరుస్తూ ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తుంటామని తెలిపారు.

ఉపాధి హామీ చట్టాలను

పకడ్బందీగా అమలు చేయాలి

ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

ప్రజాశక్తి-కర్లపాలెం

మాట్లాడుతున్న ఎంపిటిసి సాంబశివరావు

గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను జాగ్రత్తగా అమలు చేసినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. మంగళవారం కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని పథకాలను గుర్తించడం కోసం జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో పనులను జాగ్రత్తగా గుర్తిస్తే ప్రజలకు ఎక్కువ పని దినాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామంలో ప్రజలు సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులుగా ఉన్న తమ పిల్లలను ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో సెక్రటరీ పి వెంకటేశ్వరరావు, టీపీ శివయ్య, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

9 గంటల విద్యుత్ అందించేందుకు చర్యలు

పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్

ప్రజాశక్తి-చిన్నగంజాం

రైతులకు 9 గంటల విద్యుత్ అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ ఆదేశించారు. మంగళవారం మండలం పెద్దగంజాం మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి నివాసం వద్ద వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల గురించి విద్యుత్ అధికారులకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై తగు సూచనలు సలహాలు అందించారు. సూచనలు అందిస్తున్న చీరాల మాజీ శాసనసభ్యులు ఎమ్మార్వో, పి పార్వతి, ఎంపిడిఓ కే స్వరూపారాణి, ఎలక్ట్రికల్ డిఈ, ఆర్అండ్‌బి డిఈ, ఎలక్ట్రికల్ ఏడి, ఎలక్ట్రికల్ ఏఈ, కన్వీనర్ మున్నం నాగేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాబురావు, ఎంపీటీసీ ఆమంచి సుబ్బారావు, ఎంపీటీసీ గోవింద్, మాజీ సర్పంచ్ కెవి రెడ్డి, కొల్లాటి ఏడుకొండలు, పద్ధతి ప్రకాష్, నూనె వెంకటేశ్వర్లు, ఆసోది గోపి, సూరి, కోట సాంబయ్య, బడే శ్రీను, బక్క రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాటిపల్లి ప్రసాద్, వెంకారెడ్డి, రంగారెడ్డి, రమణారెడ్డి, కుక్కల వెంకటేశ్వర్లు రెడ్డి, రాజుబంగారుపాలెం సర్పంచ్ భర్త దేవరకొండ శీను, లక్ష్మీనారాయణ, మారెళ్ల రామకృష్ణ, శిఖరం రామకృష్ణ, అక్కల చంద్ర, రామయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, సుభాని, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం యాజలి గ్రామ పంచాయతీ పరిధిలో స్థానిక ఎస్‌సి కాలనీకి చెందిన తుపరి అబ్రహాం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా నగదును యాజలి గ్రామసర్పంచ్ నాదెండ్ల భానుప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ భీమా బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎంపీటీసీ ఏపూరి నవనీతమ్మ, పంచాయతీ కార్యదర్శి సునీత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

679 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని తనుబుద్ధివారిపాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. యద్దనపూడి ఎంపిడిఒ డి కృష్ణ కుమారి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం అన్నారు. కార్యక్రమంలో మొత్తం 679 మందికి వైద్య పరీక్షలు చేశారు. అందులో 145 మందికి కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మి, గౌరి, అనిల్, హరికృష్ణ, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణమ్మ, నిహారిక, సుభాషిణి, వీరబాబు, మాజీ సర్పంచ్ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం..ఆరోగ్య సురక్ష!

డిఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

హెల్త్ చెకప్ చేయించుకుంటున్న డిఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-టంగుటూరు

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిరుపేదలకు ఓ వరం లాంటిదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.రాజ్యలక్ష్మి, కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని ఎం నిడమలూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గ్రామాలలోని ఆరోగ్య సిబ్బంది ద్వారా ఇంటి ప్రతి ఇంటిలో ఉన్న వ్యాధిగ్రస్తులను ఇంటింటి సర్వే ద్వారా గుర్తించారన్నారు. ప్రస్తుతం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సదరు వ్యాధిగ్రస్తులతో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను కూడా ఈ కార్యక్రమం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేపట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఎం నిడమలూరు వైద్య శిబిరంలో దాదాపు 480 మందికి ఆరోగ్య పరీక్షలు జరిపి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. 25 మంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను రిమ్స్‌తో పాటు ఇతర ఆరోగ్యశ్రీ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జి బాలాజీ అశోక్ పేర్కొన్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ రాజ్యలక్ష్మి ఎం నిడమలూరులోని వైద్య శిబిరాన్ని సందర్శించి అక్కడ పేదలకు అందుతున్న ఆరోగ్య పరీక్షలు, పంపిణీ చేస్తున్న మందుల నాణ్యతను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను డిఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి, వరికూటి అశోక్ బాబు పరిశీలించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి నారదముని, ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ మల్లేశ్వరి, గ్రామ సర్పంచ్ పిడుగురాళ్ల వెంకట శేషమ్మ, పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ జి బాలాజీ అశోక్, డాక్టర్ అత్తంటి దివ్యశ్రీ, స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ విజయేంద్ర, పంచాయతీ కార్యదర్శి బి సుబ్బాయమ్మ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆర్ సత్యవతి, విఆర్ఓ ఎం కొండలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివోఏల సమస్యలు పరిష్కరించాలి..

వెలుగు యానిమేటర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి-బాపట్ల

వివోఏలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వెలుగు యానిమేటర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. వెలుగు క్రాంతి పథం శాఖలో పనిచేస్తున్న వివోఏల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం బాపట్లలో పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగిన వివోఏల 36 గంటల ధర్నాలో ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చారని, ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని చెప్పారు. విత్తనాలు అమ్మటం, గేదెలు, గొర్రెల యానిట్లను కొనుగోలు చేయించడం లాంటివి టార్గెట్ రూపంలో పెట్టి వివోఏలను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్కీం వర్కర్లపై ప్రభుత్వ ఒత్తిడి కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివోఏలకు ఇచ్చిన కాలపరిమితి జీవోను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివోఏల సమస్యలు పట్టించుకోకపోతే డిసెంబర్లో చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపిస్తామన్నారు. ధర్నా కార్యక్రమానికి వివోఏ జిల్లా అధ్యక్షులు టి.పుణ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచాల లక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందార్, యూనియన్ నాయకులు కృష్ణ కుమారి, జ్యోతి, పద్మ, చిన్నలక్ష్మి పాల్గొన్నారు.

ధర్నా శిబిరంలోనే వివోఏలు..

వివోఏలకు హెచ్ఆర్ అమలుచేయాలని కోరుతూ వివోఏలు తలపెట్టిన 36 గంటల ధర్నా కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో వివోఏలు శిబిరం వద్ద నిద్రించారు. కార్యక్రమంలో వెలుగు యానిమేటర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, కుంచాల లక్ష్మి, వివోఏలు ఉన్నారు.

వివోఏలను విధుల్లోకి తీసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో 600 మంది విఒఏలను తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఏపి వెలుగు విఒఏ ఉద్యోగుల సంఘం, ఎపి మెప్మా రిసోర్స్‌పర్సన్స్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంటేనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లాలో దాదాపు 600 మంది విఒఏలను తొలగించటం దుర్మార్గమైన విషయమన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి డి.మహేష్, రెహానా, స్వాతి, పద్మావతి, గోవిందమ్మ నాయకత్వం వహించారు. కార్యక్రమంలో విఒఏ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొందాం

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా ఎన్నుకునేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బూచేపల్లి కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి.?' అనే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సమిష్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. 2024 ఎన్నికల్లో బూటకపు హామీలతో వస్తున్న చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు మాట్లాడుతూ గడపగడపకూ కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. 'జగనన్నను నమ్ముదాం' కార్యక్రమాన్ని ఇంటింటికీ వెళ్లి విజయవంతం చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చల్లా అంకులు, ఇన్‌ఛార్జి ఛైర్మన్ బి.వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు కె.శేఖరరెడ్డి, నాయకులు గోగినేని వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి జె.శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు ఓబులరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక బృందావన్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. అక్కడ రోడ్లు, కాల్వల శుభ్రతమీద సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులు సక్రమంగా విధులకు వస్తున్నారా , లేదా...? ప్రతిరోజు ఇంటి వద్దకే వచ్చి చెత్త సేకరణ చేస్తున్నారా...! క్లాప్ ఆటోలు ఇళ్లవద్దకు వస్తున్నాయా....? అనే వివరాలను స్థానికులను అడిగితెలుసుకున్నారు. తడిచెత్త, పొడిచెత్త, హానికార చెత్తను మూడు బుట్టల విధానంలో వేరు చేసి చెత్త ఆటోలకు అందించాలని ప్రజలను కోరారు. కమిషనర్ వెంట శానిటరి ఇన్స్‌పెక్టర్ షేక్ బాజ్జీ, తదితరులు ఉన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలని

పారిశుధ్య కార్మికుల మెరుపు సమ్మె

- విధులు బహిష్కరించి కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన
- లిఖితపూర్వక హామీ ఇచ్చిన మేయర్, కమిషనర్

కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలని కార్మికులు మంగళవారం మెరుపు సమ్మెకు దిగారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు నగరంలోని అన్ని మస్టర్ పాయింట్ల వద్ద విధులు బహిష్కరించి కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈఏడాది ఆగస్టు ఒకటో తేదిన అధికారుల సమక్షంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 2019 నుంచి ఇప్పటి వరకు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని, చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో 11మంది కార్మికులు చనిపోతే అందులో ఆరు మంది కుటుంబ సభ్యులకే పనిచేసుకునేందుకు అవకాశం కల్పించారని తెలిపారు. ఇది చాలా దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన వారి కుటుంబ సభ్యులకు కూడా పనిచేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఐదారు సంవత్సరాల నుంచి కార్పొరేషన్‌ను నమ్ముకొని పనిచేస్తున్న కార్మికులను పక్కన పెట్టి, బయట వ్యక్తులను, కార్పొరేషన్‌తో సంబంధం లేని వ్యక్తుల పేర్లను ఆప్కాస్‌లో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులను పక్కన పెట్టి బయట వ్యక్తులను ఆప్కాస్‌లో చేర్చడం దుర్మార్గమన్నారు. అధికారులు, నాయకులు వారి వ్యక్తిగత లాభం కోసం, డబ్బులకు అమ్ముడుపోయి ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇది చాలా సిగ్గుచేటని పేర్కొన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు ఇచ్చిన హామీలను రెండు మాసాలు పూర్తి అయిన అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య విధులు నిర్వహించే కార్మికులకు కనీసం పనిముట్లు కూడా అందించలేని పరిస్థితుల్లో నగరపాలక సంస్థ ఉందని విమర్శించారు. చీపుర్లు, చెత్తబుట్టలు, పుష్‌కాట్లు, సేఫ్టీ మెటీరియల్స్ అందించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యల మీద గత రెండు మాసాల కిందట కార్మికులు ఆందోళన చేసి అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. అప్పుడు సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన అధికారులు తరువాత విస్మరించారని విమర్శించారు. సమస్యలను ప్రస్తావించిన ప్రతిసారి పదిరోజులు సమయం కావాలంటూ అధికారులు సమస్యను పరిష్కరించకుండా వాయిదా వేయడం మంచి పద్ధతి కాదన్నారు. తమ పిఎఫ్, ఈఎస్ఐ రికార్డులను సరిచేయాలని నెలల తరబడి కార్మికులు కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా సంబంధిత గుమస్తాలు, కంప్యూటర్ ఆపరేటర్లు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల మెరుపు సమ్మె విషయం తెలుసుకున్న మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరి సూపర్ వైజర్ ఎస్ పిచ్చయ్య, కార్మికులు, కార్మిక నేతలతో చర్చలు జరిపారు. కార్మికుల ఆందోళన వద్దకు వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ ఛాంబర్‌లో వారితో సమావేశం నిర్వహించారు. పారిశుధ్య విభాగంలో పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు పనిచేసుకునేందుకు అవకాశం కల్పించాలని, చనిపోయిన కార్మికులకు రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని కార్మికనేతలు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. కోవిడ్ సమయంలోనూ, ఆతరువాత విధుల్లోకి తీసుకున్న కార్మికులందరినీ ఆప్కాస్‌లో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనిచేసుకునేందుకు అవకాశం కల్పించే విషయం, కోవిడ్ కార్మికులు, ఇతర కార్మికులను ఆప్కాస్‌లో చేర్చే విషయంమీద వెంటనే స్టాండింగ్ కమిటీ సమావేశంలో తీర్మానించి, కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామని, మేయర్, కమిషనర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న విషయాలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి లిఖిత పూర్వక హామీ ఇవ్వడంతో కార్మికులు వారి ఆందోళనను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కె సామ్రాజ్యం, యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు యు రత్నకుమారి, కె గోపి, నాయకులు టి విజయ, కె మోహన్‌రావు, కె బాలకృష్ణ, జ్యోతుల శ్రీనివాసరావు, బి చిన్నబ్బాయి, సిహెచ్ అక్కేశ్వరరావు, ఈ లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.